## బీఆర్ఎస్ శ్రేణుల ప్రచారం



నగరంలో ఓటు అభ్యర్థిస్తున్న మేయర్

కార్పొరేషన్, ఏప్రిల్ 30: నగరంలోని 33వ డివిజన్‌లో మంగళవారం బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్‌కు మద్దతుగా మేయర్ యాదగిరి సునీల్ రావు, 35, 37, 60, 24, 21, 44, తదితర డివిజన్లలో కార్పొరేటర్లు, నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. బీఆర్ఎస్ నాయకులు నరేందర్, బాలు, అనిల్, హమీద్, ధన్‌రాజ్, తదితరులు పాల్గొన్నారు. 3వ డివిజన్‌లో కార్పొరేటర్ కంసాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పెండ్యాల మహేశ్‌కుమార్, దర్పల్లి క్రాంతి, సంపతి అశోక్, చిలుమల మహేందర్, మూల శ్రీరాములు, ఆంజనేయులు, కెమసారం తిరుపతి, నారాయణమ్మ, లావణ్య, స్వప్న, వెంకటమ్మ, అనసూర్య తదితరులు పాల్గొన్నారు.

మానకొండూర్ రూరల్/సైదాపూర్/చిగురుమామిడి/శంకరపట్నం/కొత్తపల్లి, ఏప్రిల్ 30: మానకొండూర్ మండలం కొండపల్కల, సైదాపూర్ మండలం ఎక్లాస్‌పూర్, చిగురుమామిడి మండలం రేకొండ, సుందరగిరి, ముదిమాణిక్యం, కొత్తపల్లి పట్టణంతో పాటు మండలంలోని చింతకుంటలో, శంకరపట్నం మండలం కేశవపట్నంలో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వినోద్‌కుమార్‌కు మద్దతుగా పార్టీ శ్రేణులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో వినోద్‌కుమార్ కొడుకు బోయినపల్లి అమిత్‌తో పాటు ఆయా మండలాల్లోని బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.




★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16k to 18k, ఏజెంట్ కమీషన్ 6k. Ph: 9640258899, 9640468899

NT-311845-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.




# 'పది'లో మెరికలు

- టెన్త్‌లో ప్రతిభ చూపిన ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు

కమాన్‌చౌరస్తా, ఏప్రిల్ 30: పదో తరగతి ఫలితాల్లో జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు ప్రతిభ చూపి, మంచి మార్కులు సాధించారు. కాగా, నగరంలోని బోయవాడలో గల శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు బీ అఖిల, హరిణి, అక్షర, సంజన, వర్షిత్, రితికరెడ్డి 10 జీపీఏ సాధించినట్లు ఏజీఎం రాజు, ప్రిన్సిపాల్ పద్మజా రెడ్డి పేర్కొన్నారు. 100 శాతం ఉత్తీర్ణత శాతం సాధించినట్లు చెప్పారు. డీన్ సునీల్ కాంత్, కోఆర్డినేటర్ ప్రవీణ్, సీబ్యాచ్ ఇన్‌చార్జి మహేశ్, ఏవో మనోహర్ రెడ్డి, శ్రీనివాస్, శ్రీకాంత్ ఉన్నారు.

**జాన్సన్, కోరా పాఠశాలలో..**

నగరంలోని జాన్సన్ అండ్ కోరా పాఠశాలలో సంహిత 10 జీపీఏ, పలువురు విద్యార్థులు 9.8, 9.7, 9.5, 9.3 జీపీఏ సాధించినట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రతిభ చూపిన విద్యార్థులను పాఠశాల డైరెక్టర్లు మహిపాల్ రెడ్డి, వరప్రసాద్, హరికృష్ణ, రాం రెడ్డి, సంతోష్ రెడ్డి అభినందించారు.

**ఫండస్ విద్యార్థుల ప్రభంజనం.**

ఫండస్ ఉన్నత పాఠశాలలో అక్షయ, శ్రీవర్షిణి, సిద్ర 10 జీపీఏ సాధించినట్లు కరస్పాండెంట్ పద్మజ-ప్రభాకర్ రెడ్డి చెప్పారు. 21 మంది విద్యార్థులు 9, ఆపై జీపీఏ సాధించినట్లు పేర్కొన్నారు. విద్యార్థులను కరస్పాండెంట్‌తోపాటు డైరెక్టర్ స్నేహాసుశాంక్ రెడ్డి, ఉపాధ్యాయులు అభినందించారు.

**సువిద్య పాఠశాల..**

విద్యానగర్‌లోని సువిద్య పాఠశాలలో ముగ్గురు 10, ముగ్గురు 9.8, ఇద్దరు 9.5 జీపీఏ, మిగిలిన విద్యార్థులు మంచి జీపీఏ సాధించినట్లు యాజమాన్యం తెలిపింది. విద్యార్థులను కరస్పాండెంట్ మట్టతిల్ బాబు, ప్రిన్సిపాల్ మధుకుమార్, అకాడమిక్ ఇన్‌చార్జి శేషుమణి అభినందించారు.

**బ్లూ బెల్స్ పాఠశాల..**

హనుమాన్‌నగర్‌లోని బ్లూబెల్స్ పాఠశాలలో తొమ్మిది మంది విద్యార్థులు 10 జీపీఏ సాధించినట్లు విద్యాసంస్థల కరస్పాండెంట్ జంగ సునీత-మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. మిగతా విద్యార్థులు మంచి జీపీఏ సాధించినట్లు తెలిపారు. విద్యార్థులను కరస్పాండెంట్ జంగ సునీత-మనోహర్ రెడ్డి, ఉపాధ్యాయులు అభినందించారు.

**రత్నం పాఠశాల..**

విద్యానగర్‌లోని రత్నం పాఠశాల విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో మరో సారి సత్తా చాటారని పాఠశాల వ్యవస్థాపకుడు కే రత్నయ్య పేర్కొన్నారు. 11 మంది విద్యార్థులు 10 జీపీఏ, పెద్ద సంఖ్యలో విద్యార్థులు 9 జీపీఏపై సాధించడంపై హర్షం వ్యక్తం చేశారు. ప్రతిభ చూపిన విద్యార్థులను ఆయన అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కే రమేశ్, ప్రిన్సిపాల్ ప్రవీణ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**వాణీనికేతన్ విద్యార్థుల విజయకేతనం**

జిల్లా కేంద్రంలోని వాణీనికేతన్ పాఠశాల విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల డైరెక్టర్ రేణుక పేర్కొన్నారు. 52 శాతం విద్యార్థులు 9 జీపీఏ పైగా సాధించారని హర్షం వ్యక్తం చేశారు. ఇందులో డీ శశాంక్, ఎం భువన విజయ్, కే కశ్యాప వద్ర, ఎస్ సాయి లాస్య 10 జీపీఏ సాధించినట్లు పేర్కొన్నారు. విలువలతో కూడిన విద్యనందించడం వల్లే ఇది సాధ్యమైనట్లు చెప్పారు.

**ప్యారడైజ్ పాఠశాల...**

జిల్లాలోని ప్యారడైజ్ విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించినట్లు పాఠశాల చైర్మన్ డాక్టర్ పీ ఫాతిమా రెడ్డి పేర్కొన్నారు. జే సాద్విక, వీ శివాని, పీ హాసిని, బీ శరణ్య, కే సతీశ్ రెడ్డి, సామియా రహీం, సాదియాసామ్రిన్, రుహీ తబస్సుమ్ 10 జీపీఏ సాధించారన్నారు. అలాగే, 17 మంది విద్యార్థులు 9.8 జీపీఏ, 17 మంది 9.7, 53 మంది 9 జీపీఏ ఆపై సాధించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను అభినందించారు.

**లారెల్ విద్యార్థులు..**

సప్తగిరికాలనీలోని లారెల్ హైస్కూల్ విద్యార్థులు అద్భుతమైన ఫలితాలు సాధించినట్లు కరస్పాండెంట్ బీ వెంకటేశ్వరావు, ప్రిన్సిపాల్ బీ మంజుల రావు పేర్కొన్నారు. 10 మంది విద్యార్థులు 10 జీపీఏ, 41 మంది 9.0 జీపీఏ ఆపై సాధించినట్లు తెలిపారు.

హుజూరాబాద్‌టౌన్/గంగాధర/సైదాపూర్/కరీంనగర్ రూరల్/ చిగురుమామిడి/శంకరపట్నం/ మానకొండూర్/ చొప్పదండి/వీణవంక, ఏప్రిల్ 30: పదో తరగతి ఫలితాల్లో హుజూరాబాద్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అత్యంత ప్రతిభ చూపినట్లు ఎంఈవో వెంకటనర్సింహారెడ్డి తెలిపారు. గంగాధర మండలంలోని మోడల్ స్కూల్, మైనారిటీ, ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యార్థులు మంచి మార్కులు సాధించినట్లు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తెలిపారు. సైదాపూర్ మండలంలో వందశాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈవో వెంకటనర్సింహారెడ్డి తెలిపారు. కరీంనగర్ రూరల్ మండలం నగునూర్ జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు మంచి మార్కులు సాధించినట్లు ప్రధానోపాధ్యాయులు తెలిపారు. చిగురుమామిడి మండలంలో 94.2% ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈవో శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. శంకరపట్నం మండలం కన్నాపూర్, కొత్తగట్టు, గద్దపాక జడ్పీ ఉన్నత పాఠశాలలతో పాటు కేజీబీవీలో వంద శాతం, కేశవపట్నం జడ్పీ హైస్కూల్‌లో 95 శాతం, ఎరడపల్లి హైస్కూల్‌లో 93 శాతం, మొలంగూర్ హైస్కూల్‌లో 92 శాతం, తాడికల్ హై స్కూల్‌లో 91 శాతం, మెట్‌పల్లి హైస్కూల్‌లో 88 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈవో వెంకటనర్సింహారెడ్డి వెల్లడించారు. మోడల్ స్కూల్‌లో 100 మంది విద్యార్థులకు ఒకరు ఫెయిల్ అయినట్లు పేర్కొన్నారు. మానకొండూర్ మండలంలో 95.12 శాతం, వీణవంక మండలంలో 91 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈవోలు మధుసూదనాచారి, శ్రీనివాస్ తెలిపారు. చొప్పదండి మండలం రుక్మాపూర్ ఆదర్శ పాఠశాలలో వందశాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ రమేశ్ తెలిపారు.

## వెబ్ పోర్టల్ ఆవిష్కరణ

హుజూరాబాద్‌టౌన్, ఏప్రిల్ 30: కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ వెబ్‌సైట్‌కు సంబంధించిన వెబ్ పోర్టల్‌ను బీఎస్ఐటీ సాఫ్ట్‌వేర్ సర్వీసెస్ సంస్థ రూపొందించింది. కాగా, హుజూరాబాద్ పట్టణంలోని ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి నివాసంలో వెబ్ పోర్టల్‌ను హైకోర్టు న్యాయవాదుల ఆధ్వర్యంలో బోయినపల్లి వినోద్‌కుమార్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో బీఎస్ఐటీ సీఈవోలు భానుచందర్, శారద, హైకోర్టు న్యాయవాదులు చెంగల్వ కళ్యాణ్‌రావు, లలితారెడ్డి, చంద్రశేఖర్‌రావు, లక్ష్మణ్, గంగా, పద్మిని, అమృత్‌రావు, విశ్వేశ్వర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.



















